12 పేజీలు అర్ధణా.

ప్రతి గ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిబిడ్డ చదువుకోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నంపెట్టేది నేను-

అందిలేక మలమల మాడి చచ్చేది నేను- —రైతు.

సంవత్సరం చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

సంపుటము 9 | శుక్రవారము 22—4—38. - నెల్లూరు | సంచిక 15

## ఆంగ్లో ఇటాలియన్ ఒడంబడిక.

మసోలినీ అబిసీనియా ఆక్రమించినా స్పెయిన్ విషయములో ఎంత జోక్యం కలుగజేసుకొనినా ఇంగ్లండు సహించివుండింది. ఆనాడు అబిసీనియా విషయంలో ఇటలీ ఆక్రమం చేస్తున్నదనిచెప్పి శాంక్షన్సు ప్రయోగం పెట్టవలెనన్న ఇంగ్లండు నేడు ఇటలీ సఖ్యత పొందగోరి ఒడంబడిక గావించుకొనింది. ఇందువలన ఇంగ్లండు యుద్ధానికి వెనుకడుగు వేస్తున్నదని స్పష్టమగుచున్నది. ఇతరదేశాల క్షేమం ఎటుల అవునది అయినా, చిన్నదేశాలు పెద్దదేశాలకు ఎటుల బలి అయినా తనకు మోపురానంతవరకు, తన ఆయుధ నిర్మాణ కార్యక్రమం పూర్తియగునంతవరకు ముందడుగు వేయని వైఖరి అవలంబిస్తున్నది ఇంగ్లండు. ఇదే ఇటలీ ప్రశ్నమీద ఏడన్‌కు, చాంబర్లేన్‌కు భేదాభిప్రాయమువచ్చి ఇటలీ గావించు ఆక్రమాలను ఇంగ్లండు ఇంక ఏంతమాత్రము సహింపజాలదనియు వెంటనే ఇటలీపట్ల అవసరచర్య తీసికొనవలెనని ఏడన్ పట్టుదల వహించుటయు, ప్రస్తుతమున ఇటలీతో కయ్యమునకు దిగుటవలన పడదని ప్రధాని చాంబరు అభిప్రాయపడుటయు జరిగి మంత్రివర్గమునుండి ఏడన్ నిష్క్రమణకు కారణమాయెను. ఇందువలన ఇంగ్లండు ఇటలీతో విరోధమువహించుటకు ప్రస్తుతము సిద్ధముగ లేక ఇటలీ ఎట్టి ఆక్రమచర్యలు గావించినా సౌఖ్యము కలిగించుకొనజాలకున్నది. సౌఖ్యము కలుగజేసికొనినచో మధ్యధరా సముద్రమునందు తనకున్న ఆధిపత్యమునకు భంగపాటు కల్గజేసెగాయని ఇంగ్లండు భీతి. ఈ ఒడంబడికవలన మధ్యధరా సముద్రములో రెండుదేశములకుగల [illegible] వములు శాంతించినవి. రెండు ప్రభుత్వములును సముద్రమార్గ విషయములోను, తమ ఆఫ్రికా రాజ్య విషయములోను ఈ యొడంబడికయందు పూరింపబడెను. ముఖ్య అభిప్రాయ భేదములు సమన్వయ మాయెను. ఈ ఒడంబడికను గురించి ఇంగ్లాండునందలి డెయిలీ హెరాల్డు పత్రిక ప్రధాని చేంబర్లేనుగారు అబిసీనియాను సమ్మించి ద్రోహం చేసిరనియు, ఇక స్పెయినుకు కూడ ద్రోహం చేయదలచిరనియు వ్రాసెను.

ఈ ఒడంబడిక వలన మసోలినీకి రెండువిధముల సౌకర్యము, అనుకూలత యేర్పడినది. ఇంతకు పూర్వము హిట్లరుతో ఒక ఒడంబడిక గావించుకొనియుండెను. ఇటు ఇంగ్లాండుతో అటు హిట్లరుతో ఒడంబడికలు గావించుకొనియుండుటం వలన ఇంగ్లాండు ఒడంబడికను చూపించి హిట్లరును బెదరించును, హిట్లరుతో చేసుకొన్న ఒడంబడికను చూపించి ఇంగ్లాండును బెదరించును. ఇటుల ఇద్దరివలన తనకు యేలాటి ఆటంకము లేకుండునటుల చేసుకొని తన కార్యములను సాధించుకొనుచుండును. అయితే ఈ ఒడంబడికవలన స్థిరమైనశాంతి యేమైనా యేర్పడగలదా యను ప్రశ్న తీర్మానించవలసియున్నది. ప్రస్తుత పరిస్థితుల గమనించినచో ఈ ఒడంబడిక వలన తాత్కాలిక విరామమే లభించునుగాని యుద్ధము రాకుండ నివారించి స్థిరమైన శాంతిపరిస్థితులు యేర్పడజాలవు.

### ఒడంబడిక వివరాలు.

(1) రెండు దేశములలో ఎవరైనను ఒకరు మెడిటరేనియన్‌లోగాని ఎర్ర సముద్రంలోగాని క్రొత్తగా నావా విమానాశ్రయములు నిర్మింపదలచినయెడల మరొకరికి ముందుగా తెలియజేయవలెను.—

(2) సవుది అరేబియా, యెమెన్ దేశముల స్వాతంత్ర్యమును రెండు పక్షులవారు గౌరవించవలెను.—

(3) ఒకరికొకరు హానిచేయు ఉద్దేశముతో ప్రతికూల ప్రచారము చేయకూడదు.—

(4) ఎర్రసముద్రములోని దీవులలో వుభయులలో ఎవరుకూడా ఆధికారము స్థాపించుకొనకూడదు. కాని మక్కాకుపోవు యాత్రికుల ఆరోగ్యమును కాపాడుటకొరకు కామరాన్‌లో బ్రిటిష్ వుద్యోగులు వుండుటకు ఇటలీ అభ్యంతర పెట్టకూడదు—

(5) అబిసీనియాలోని ట్సానాసరస్సు విషయమై ఇటలీప్రభుత్వము ఇదివరకుచేసిన వాగ్దానమును తిరిగి బలపరచినది. ఈ విషయములో బ్రిటనుకుగల హక్కుల యెడల ఇటలీకిగల బాధ్యతను ఇటలీ ప్రభుత్వము పూర్తిగ గుర్తించినది.

(6) అన్ని ప్రభుత్వములవారు సూయజ్ కాలువను యథేచ్ఛగ వాడుకొనుటకు ఉభయులు అంగీకరించిరి.

(7) నావా నిర్మాణమునకు పరిమితిని ఏర్పరచుచు లండనులో జరిగిన నావా సంధి నరతులను పాటించుటకు ఇటలీ అంగీకరించినది.

### స్పెయిన్ ప్రశ్న.

స్పెయిన్‌లోని విదేశసైనికుల విషయమై బ్రిటీషు ప్రభుత్వంవారు ఏర్పరచిన సూత్రములకు ఇటలీ అంగీకరించినది. స్పెయిన్ యుద్ధంముగియగానే స్పెయిన్‌లోని ఇటలీ సైనికుల నందరిని పిలిచివేయుటకు ఇటలీ అంగీకరించినది. అట్లు జరుగనియెడల స్పెయిన్ యుద్ధం ముగిసినవెంటనే ఇటలీ సైనికులనందరిని, ఇటలీ యుద్ధపరికరములన్నిటిని తప్పకమరలించుటకు ఇటలీ అంగీకరించినది. స్పెయిన్‌లో రాజకీయ ఆర్థిక హక్కులుకూడా అవసరములేదని ఇటలీ అంగీకరించెను.

ఆంగ్లో ఇటాలియన్ ఒడంబడిక ఆచరణలోనికి రాకముందే స్పెయిన్ సమస్యను పరిష్కారము చేయవలెనని బ్రిటను కోరినది. జరుగబోయే జాతిసమితిసభలో అబిసీనియా సమస్యను పరిష్కారముచేయ ప్రయత్నించుటకు బ్రిటను అంగీకరించినది.

దీనిగూర్చి 7 వ పేజీ 4 వ కాలం చూడుడు

## ఎవరు నిజమైన తల్లి?



కాంగ్రెస్‌మాత పెడముగం పెడుతుంటే సోషలిస్టుమాత రైతు బిడ్డల్ని దగ్గరకు తీస్తున్నది.—

[కాంగ్రెసుసంస్థ ప్రత్యేక రైతుసంఘాలుండవచ్చును కాని అని కాంగ్రెసుకు వ్యతిరేకంగామాత్రం వుండగూడదన్నది.

పటేలువంటి నియంతలు రైతుసంఘాలంటే మూతి ముక్కు తిప్పుకుంటూ రైతుబిడ్డల్ని వీధుల్లో పారేస్తామని బెదిరిస్తున్నారు. సోషలిస్టు పక్షంవారు రైతుసంఘాల్లో చేరి వారి కార్యక్రమాన్ని సంపూర్తిగా వారికి తోడు వారోడుగా రైతుసేవ చేస్తున్నారు. మాస్ కాంటాక్టు (Mass contact) అంటే ఇదేనా!]

## మునిసిపల్ ఎలెక్షన్ రంగం.

చిత్రగుప్తుడు.

ప్రథమవార్డులో శ్రీ శెట్టిగార్ని కాంగ్రెసు వారదస బెట్టించి తమపాలెాస్తున్నారు ప్రమద గణాలంతా. శెట్టిగారూ! ఇంతకాలం మందిలని వింతలోని యీగా దొంగతయ్యా పక్షపేమి?

* * *

రెండోవార్డు:— కాకోలంగారు విర్రవీగి నందుకు సంతోషమకు కాని ఆయ్యే! ఆ పంథ మరి శ్రుతిమీరి బాగుండలేదు!

* * *

మూడవవార్డు:— అయ్యో! యీ కాంగ్రెసు రావన్నా వచ్చిందిగాని అన్నదమ్ముల మధ్య కూడా చీలికలేనా? ఏళ్లోదరులు, ఏకకుటుంబీకులు, రాజకీయంలో భిన్నమార్గాలు నడుస్తున్నారు. మనుభూషు పిచ్చిరెడ్డి, తమ్ముడు కోదండరామిరెడ్డికి వ్యతిరేక ప్రచారమా! ఇదీ కాంగ్రెసు తత్వమంటే— * * *

నాలుగవవార్డు:— తిరుగా చివరకు సుబ్బయ్య పెమబోలుగారు కాంగ్రెసు అభ్యర్థి గాకడం మానిపిస్తాం. * * *

ఆయిదవవార్డు పోటీలేదు.

* * *

ఆరవవార్డు:— కాంగ్రెసు పద్మనాభయ్యతో కేగూరు వెంకటప్పయ్య పోటుకుంటున్నారు. ఈ ప్రోత్సాహంలో వీరి బ్రతుకుకుగాని బ్రతుకు మిత్రునికిగాని ఏమాత్రం శోక్యంలేదని యింయమూలంగా యీరుమ్యందిక్ తెలుపడమైంది. వెంకటప్పయ్యా! నీతోటి విద్యార్థికుడు చేయ తగినపనేనా?

ఏడవవార్డు:— గతం ధాన్యశంకరీమాత వరిని సుబ్బారావు శెట్టి వర్తకులు అత్యందరంత కాంగ్రెసు కృత మనేటుతో పోటీచేయుని యూమకొన్న శ్రీ. వెంకటరత్నంనాయుడు గారికి మా ధన్యవాదాలు.

* * *

ఎనిమిదవవార్డు:— మా మునిత్రాజా గోపాలం ఓడినా గెల్చినా విశ్వసంతోషమే. మావాళ్లోనా శిష్టర్ మెంబర్ కూడా పాదశెత్తిపోవాలి. ఓటర్ల రా! ఒక్క మాటు పంపండి ఆయనూ మాస్టారు.

* * *

తొమ్మిది:— శాస్త్రుతేనే సుబ్రహ్మణ్యశేఖర కాంగ్రెసు కాండిడేటు పేరూరు లక్ష్మణలో పోటీ. పద్ధతి- పాలసీ లేకుంటే ఏలా వెంత్రు మరేది? * * *

పది:— హనుమంతరావు అజాతశత్రుడు. విప్పర్తి రామునకు పరమాత్మకీయ మిత్రుడు. నరసింహారావు జస్టిసుగోత్రుడు. యుక్తాయుక్తాలెరిగిన ఓటర్లు ఎవరిని ఎన్నుకోవాలో తెలుసు. సి. వి. నరసింహారావుగారు కేసో యొల్లుండో పొంగతోట కొలంయిలగ గుంటలు తోవ్విస్తారట. యీదఫా కూడా—

* * *

పదకొండు:— శివరామయ్యపంతులునకు యిక్కడ పోటీలేదుగాని అధ్యక్షస్థానంలో పోటీ చేయుండవని కోర్పొతిస్తు అంటున్నారు.

* * *

పన్నెండు:— దీనికి సివిక్‌బోర్డు ఏనిర్ణయం చేయకపోవడం బాగాలేదు. రాఘవరెడ్డిగారు కాంగ్రెసు ముద్రవేయించుకోని దిగితే బాగుండేది.

* * *

పదమూడు:— వెంగన్న సాటి-పోటీ లేని వక్కి— * * *

పద్నాల్గు:— కాంగ్రెసువారు వెంకటరెడ్డి గారి 12-వార్డు మారిస్తే దాన్ని పాలావుకున్నేకని దొరవారు కాంగ్రెసు విశ్వనాథరావు మీదికి దంతారు. కాంగ్రెసువారు- ఓటర్లు వీరికి ప్రత్యేక కృతి చేసితీరాలి.

* * *

పదిహేను:— ఇది ఎ. సి. రెడ్డిగారి పోటీ లేని సీటు. * * *

పదహారు:— ఖోజేసాహెబు విశ్రాంతి కోరుకుంటూనాన్నా స్వార్థపరులు కొందరు అడ్డుపడుతున్నారు. ఓటర్లు యీరవాస్తవన్ని కనుగొని వీరికి గుణపాఠంచేర్పాలి * * *

17—18—19 స్థానాలు మనక్కరద్దూ.

* * *

ఇరవై:— ఇక్కడ కాంగ్రెసుకు దోక్యం లేని విషయం. ఎవరుగెల్చినా కాంగ్రెసు కే ఓటు ఆయితే ఆదస్త్రీజన కాంబ గెల్వాలని మన అభిమతం- * * *

ఇరవైయొకటి:—రావుసాహెబ్ కుమారుడు రామిరెడ్డి అమాయకుడు, కాంగ్రెసభిమాని. అత్తగారిల్లు జస్టీసుకు కుంభహారతి బట్టినా తానెపుడూ కాంగ్రెసుకే నమస్కరించేవాడు. గత పర్యాయము కాంగ్రెసుపక్షాన నిల్చిన పాటి పత్తి వెంకయ్యనుగూడ ఎన్నుకొమ్మని వచ్చు పెట్టి అంటున్నది. * * *

ఇరవైరెండు:—గాదం చిన్నయ్య మీరందరు ఎరిగినవాడేగా?

* * *

అప్పుడే చేర్‌మెన్‌షిప్పుకు యిద్దరు నిరంతరం గాను- ఒకరు అనుమానంగాను నోరు చప్పరిస్తున్నారు. సివిక్‌బోర్డు నిర్ణయమయ్యేదాక వ్యక్తులు చేతులుచాపకుంటే మెరుగు.

### నెల్లూరు ముచ్చట్లు.

6 వ పేజీ కొరక.

తీరాదు. ఏసాంప్రదాయ ప్రకారమైనా నింది తున్నప్పై స్పష్టంగా తీరాలోకం తుండాలి, ఇక్కడ అలాగాదు. నీ ప్రవర్తన పరిగాలేదు గాబట్టి డిస్‌మిస్ చేశామని ఉత్తర్వు. ఈఉత్తర్వు మీద హైకోర్టుకు అప్పీలుచేస్తే క్రిందికోర్టు వాళ్లే మీదపడి పరిశీలనకొమ్మని బుద్ధిచెంతు-

కర్మాగాల పరిపాలకులలేరగాని రోజానికింత కంటె తీరుపాద్యశ్యంకావాలెనా? పల్లెకోసం హిట్లరు-మసోలిని ఆంటివారు సేకరణ చర్యలకు సమర్పణలు ప్రకటించుకొంటుంటే పరిశాధిమానంతోనే జరగాలసిన యీ సంస్థను యింతగబ్బు బట్టించడం శోచనీయం—

దారిలకు శక్తిత్వముంటే ఈ అన్యాయానికి పరిహారం జరిగితీరాలె. ఓ పాలకులారా! ఈ విద్యార్థి విషయంలో జరిగిన మోరానికి కారణం ప్రకటించకపోతే కర్మాలను మీరు చేతులార అపవాదాల పాలుజేసినట్లు ఏర్పడుతుంది. జాగ్రత్త!!

1 వ పేజి కొరవ.

ఈఒడంబడిక ఆచరణలో పెట్టబడిన తేది రెండుప్రభుత్వములవారు నిర్ణయించెదరు. ఆచరణలోనికి వచ్చినతరువాత ఈజిప్టు ప్రభుత్వం సంభావనలుజరిపి, ఇటలీ తూర్పుఆఫ్రికా కేనియ సూడాన్ కెన్యా బ్రిటిషు సోమాలిలాండ్ దేశములమధ్య సరిహద్దు నిర్ణయించెదరు.




నెల్లూరు

క్రొత్తహాలులో

నాలుగో వారం

ఇందు పాల్గొన్న తారాగణం:

కన్నాంబ—

కాంచనమాల—

నాగయ్య—

రామానుజాచారి—

గౌరీపతి—

సుబ్బారావు—

ప్రభృతులు—

# గృహలక్ష్మి

నాడు — నేడు

ఆ ప్రథమదశలో ఆనంద సామ్రాజ్యలక్ష్మియగు రాధతో అనుభవించిన అలౌకికతరసౌఖ్యన్న సంసారమధురమయ జీవితమే చివరకు కృష్ణారావు యొక్క దుర్వ్యసనపరాయణతచే విషతుల్యంగా మారింది—

ఆంధ్రుడా! నీ నిత్యజీవితాన్ని ఆనందమయం జేసుకోవాలంటే నీయర్ధాంగితో ఈ గృహలక్ష్మి చిత్రాన్ని దర్శించు- ఇందు ఐహికాముష్మిక సాధనహేతువగు నీతి దేశాభిమానం కూడా ఇందు వెల్లివిరిసాయి

For Details:—

**Rohini Pictures,**

*43, Acharappan Street, MADRAS.*

త్వరలో విడుదల కానున్నది.

ఆంధ్రదేశమం బాబాలగోపాలము నానందాబ్ధి నోలలాడింపనున్న

కుబేరా ఫిలిమ్సువారి పౌరాణిక చిత్రం.

# భక్త మార్కండేయ

*

డైరెక్టరు
చిత్రపు నారాయణమూర్తి

మ్యూజిక్ డైరెక్టరు:
ఏ. గోపాల్ రావు
కె. సున్నయ్య

ఆర్టు డైరెక్టరు:
టి. వి. యస్. శర్మ

కవి:
విశ్వనాథ కవిరాజ

ఉత్తమ తారాగణం.

గగ్గయ్య—
రాయప్రోలు—
ఘంటసాల—
జి. యస్. స్వామి—
రామకృష్ణశాస్త్రి—
జి. శేషాచలం—
కం. నరసింహారావు—

*

శాంతకుమారి—
శ్రీరంజని—
ఇందిరకుమారి—
శకుంతల—
రత్నం—

Apply For Booking:
**Kubera Films Ltd**
**80 Punamalli High Road,**
*Madras.*


నెల్లూరు
## జిల్లా కాంగ్రెసుసంఘము

### తా॥ కాంగ్రెసుసంఘ క్రొత్త అధికారులు

తాలూకా కాంగ్రెసుసంఘ ఎన్నికలలో యీ క్రిందివారు అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకోబడిరి:—

కావలి తాలూకా

నాగమూరు వీరరాఘవయ్య (అధ్యక్షులు)
ఆకేపాటి వెంకటనరసింహ్మాం (కార్యదర్శి)

గూడూరు తాలూకా

పొన్నలూరు వీరరాఘవరెడ్డి (అధ్యక్షులు)
రేమణ వెంకటనరసారెడ్డి } కార్యదర్శులు
పులిపాక శేషాచలపతిరావు }

ఆత్మకూరు తాలూకా

గుండ్లా నరటూరెడ్డి (అధ్యక్షులు)
అడపాల వెంకురెడ్డి (కార్యదర్శి)

కందుకూరు తాలూకా

కాలిదాను మాలకొండయ్య (అధ్యక్షులు)
ఇటూరు వెంకయ్య (కార్యదర్శి)

కనిగిరి తాలూకా

కొడకలూరు సుబ్బరామయ్య (అధ్యక్షులు)
షేక్ ఖాదర్ మొహిద్దీన్ (కార్యదర్శి)

పొదిలి తాలూకా

పంగాన్నుల వెంకటేశ్వరశర్మ (అధ్యక్షులు)
నైపు వీరారెడ్డి } కార్యదర్శులు
నలబోలు వెంకటసుబ్బయ్య }

దర్శి తాలూకా

వాగిచెర్ల రామిరెడ్డి (అధ్యక్షులు)
వరకాభరణం అప్పలాచార్యులు (కార్యదర్శి)

నెల్లూరు తాలూకా.

పామూరు శివసుబ్రహ్మణ్యం (అధ్యక్షులు)
కొప్పోలు సుబ్బరామిరెడ్డి (కార్యదర్శి)

## నెల్లూరు జిల్లా బోర్డు ఖాళీలు

### కాంగ్రెసుకు దరఖాస్తులు పంపుకోండి

యీ దిగువ సమూదాహరించిన జిల్లా బోర్డు సర్కిల్సులోని స్థానములు ఖాళీపడియున్నవి. వీటికి మే నెలలో ఎన్నికలు జరుగును. నామినేషనులు మే నెల 7 వ తేది దాఖలు కావలసి యున్నవి. కాన యీ స్థానములకు కాంగ్రెసు తరఫున అభ్యర్థులుగా నిలబడ దలచువారు పది రూపాయల రుసుముతోటి తమ దరఖాస్తులను యేప్రిలు నెల తే 30 ది లోపలజిల్లా కాంగ్రెసు కార్యాలయమునకు పంపవలయును.

దక్షిణ జిల్లాబోర్డు:— 1. సిద్దాగుంట సర్కిలు (వెంకటగిరి తాలూకా)
2. గూడూరు సర్కిలు (గూడూరు తాలూకా)

ఉత్తర జిల్లాబోర్డు:— 1. కోవూరు సర్కిలు (కోవూరు తాలూకా)
2 పామేశపురం సర్కిలు (కనిగిరి తాలూకా)

జిల్లా కాంగ్రెస్ } బొమ్మా శేషురెడ్డి,
నెల్లూరు } అధ్యక్షుడు

### హాలాచి మున్సిపాల్టీలో కాంగ్రెసు కఖండవిజయము.

హాలాచి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు పక్షమున నిలబెట్టబడిన 20 మంది అభ్యర్థులు పోటీ లేకనే యెన్నుకోబడిరి.

## జమీందారీ విచారణ కమిటీ

### 20 తేదీ నుండి మరల ప్రారంభము.

జమీందారీ విచారణ కమిటీవారు మద్రాసు సెక్రటేరియటులయందు సాక్ష్యము గైకొనుట 20 తేది నుండి ప్రారంభించిరి. మొదటి రోజున సాక్షులు హెచ్చుగ రాలేదు

జమీందారుల సంఘముతరఫున వి. యస్. నరసింహాచారిగారు హాజరై విచారణ కమిటీవారు ప్రత్యేకముగ కోరిన కొన్ని అంశములపై జమీందారుల సంఘంవారు ఒక మెమొరాండమును సమర్పించుకొనెదరనిరి. జమీందారులు ప్రత్యేకముగ స్వంతబాధ్యతపై సాక్ష్యము యిచ్చెదరనియు, అందువలన సంఘం తరఫున సాక్ష్యం యివ్వబడదనియు తెలిపిరి.

తరువాత నార్త ఆర్కాటుజిల్లా నట్టేరిగ్రామ స్త్రోత్రియందార్లలో వొకరగు పి వరదాచారిగారు సాక్ష్యమిచ్చిరి. ఈగ్రామం యినాం గ్రామమనియు, మొదట 128 మందికి యివ్వబడెననియు, 1864 లో 232 మందిభాగస్తులుండిరనియు, యిప్పుడు యీసంఖ్య 1500 వరకు పెరిగినదనియు చెప్పిరి. పాలారు అనకట్టనుండి నీరును యీచెర్వు ద్వారా ప్రభుత్వంవారు తీసుకొనిపోవుచున్నను, ప్రభుత్వంవారు యీచెర్వును రిపేరు చేయించుటలేదనియు, ప్రభుత్వంవారు రిపేరు చేయుటకా వినతో స్త్రోత్రియందారులు మూడవభాగం ఖర్చులు భరించెదరనియు చెప్పిరి. కొందరు భాగస్తులు ల్యాండు సెస్సు, లోకల్ చెల్లించక తప్పిపోగా గ్రామమంతయు వేలము వేయబడుచున్నదనియు, యీ పద్ధతిని తొలగించి, స్త్రోత్రియందారులు ఎవరెవరు ఎంత చెల్లించవలయునో నిర్ణయించి తప్పిపోయినవారికే జవాబుదారీగా యుండునట్లు చేయవలెననిరి. సాగుబడిభూమి అధికమై కమ్యూనల్ భూములుతప్ప ప్రతిసెంటును వ్యవసాయము చేయబడుచున్నదనిరి.

## చీరాల కాల్పులు

### ప్రభుత్వంవారు సమర్థించుట.

ఫిబ్రవరి తే 14 వ చీరాలలో జరిగిన పోలీసు కాల్పులవిషయమై హైకోర్టు న్యాయమూర్తి గా॥ హార్విల్ గారు విచారించి ప్రభుత్వంవారికి నివేదికను సమర్పించిరి. ఈ నివేదికతో ప్రభుత్వంవారు ఏకీభవించిరి. నివేదికయందు క్రింది విషయములు తెలుపబడెను.

పరుగెత్తుచున్న వారిని చంపుటకై దేశంతో వెనుకనుంచి పోలీసులు కాల్చిరని తలచుటకు వీలులేదు. పోలీసులు కాల్చక తప్పని పరిస్థితులు యేర్పడినవి. అవసరముకంటె ఎక్కువగా కాల్చలేదని కంపెనీవారు పనివారిని పనులలో చేర్చుకొందురని చెప్పి పిలిపించి శాంతముగా నున్న వారిమీద ఫ్యాక్టరీలోనుండి కాల్పులు జరుపబడెననుట నమ్మతగినది కాదు. పెద్ద లాఠీచార్జి చేసియున్నచో కాల్పుల కవసరముండేది కాదేమో కాని అది యు సందేహమే. లాఠీచార్జీలు నిరుపయోగములగుట వలన, గుంపు చాల విస్తీర్ణమునకు వ్యాపించి యుండుటవలన రూపాయలు కాల్చుట తప్పని సరి ఆయెను. 8000 మందిగుంపు రాళ్ళతో కొట్టి తీవ్రముగానున్నప్పుడు, వారివెదురు 15 గురు పోలీసు జవానులు చాలరు. అట్టి సమయమున పోలీసులు తమవిధి నిర్వర్తించుట గుంపు తమపైబడుట నంగీకరించవలెను లేదా రూపాయలు కాల్చవలెను. కాల్పులకు అవసరమున్నదా లేదా యను విషయములయందు, పోలీసువారి చర్యయంతయు మంచి కట్టుబాట్లతో జరిగినదని చెప్పవచ్చును.